జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 2 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 6




జిల్లా ఎస్పీ
రోహిత్ రాజు
ఐపిఎస్

## ఆపరేషన్ ముస్కాన్ లో 54 మంది బాలకార్మికులకు విముక్తి

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ సత్ఫలితాలనిస్తుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్-XI విడుతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఇందులో భాగంగా జిల్లాలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి, జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలకార్మికులను గుర్తించారు. వారిలో 44 మంది మగ పిల్లలు

మిగతా 2 లో...

## సరైన ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో వ్యవసాయ, సహకార శాఖ, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో యూరియా నిల్వలు, సరఫరా, వినియోగ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, పంటల సాగుకు అవసరమైనంత సరఫరా చేయడానికి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేయడం వల్ల కృత్రిమంగా డిమాండ్ పెరిగినట్టు కనిపిస్తోందని, దీని వల్ల అయోమయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. యూరియాను పంటల సాగుకు కాకుండా ఇతర అవసరాల కోసం మళ్లించరాదని, అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏ ఒక్కరు కూడా దుర్వినియోగానికి పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. యూరియా పంపిణీ ప్రక్రియను

మిగతా 2 లో...

## కూలీలతో కలిసి వరినాటు వేసిన ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, ఆగస్టు01, ప్రజాజ్యోతి:** మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన అనంతరం బేతంపూడి గ్రామం నందు పొలంలో ట్రాక్టర్ నడుపుతూ స్వయంగా వారే దమ్ము చేసి వ్యవసాయ కూలీలతో కలిసి వరినాటు వేసి యూరియా చల్లారు. అనంతరం రైతు కూలీలతో కలిసి భోజనం చేసారు. ఎమ్మెల్యే తమతో కలిసి వ్యవసాయ

మిగతా 2 లో...





# తల్లిపాలే... శ్రీరామ రక్ష..!

2 లో..

- తల్లిపాలు బిడ్డకు పౌష్టికాహారం
- ఆగస్టు 7 వరకు తల్లిపాల వారోత్సవాలు

బిడ్డకు అమ్మ పాలు వరం.... సురక్షితం.... పౌష్టికాహారం... అన్ని పోషకాలు అందించి రోగాల నుండి రక్షించే అమృతం.... పోత పాల కంటే తల్లిపాలు తాగే పిల్లలు బలంగా... తెలివిగా ఉంటారన్నది నిరూపితమైన వాస్తవం... శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో వజ్ర సమానమైన రోగ నిరోధక శక్తిని పొందాలంటే తల్లిపాలు పట్టించాల్సిందే..



◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

## ఆపరేషన్ ముస్కాన్ లో 54 మంది బాలకార్మికులకు విముక్తి

(మొదటి పేజీ తరువాయి...)

,10మంది బాలికలు ఉన్నారు. ఈ 53మందిని వారి తల్లిదండ్రులకు, ఒకరిని హోమ్ కి అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చిన్నపిల్లలను పనిలో పెట్టుకున్న 39 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయగా, 13 మందికి నోటీసులు అందజేసారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నందున బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఈసందర్భంగా ఎస్పీ కోరారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఎస్పీ అభినందించారు.

## సరైన ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేస్తే కఠిన చర్యలు



(మొదటి పేజీ తరువాయి...)

పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి సప్లై ఆధార్ నెంబర్ ఆధారంగా నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేసిన అధికారులపై తగిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అవసరమైనంత మేరకు మాత్రమే యూరియా ఇవ్వాలని, నిల్వలు నిరంతరం తనిఖీ చేస్తూ సంబంధిత నివేదికలు సమర్పించాలని సూచించారు. రైతులు యూరియాకు బదులుగా నానో యూరియా ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు . నానో యూరియా వినియోగం వల్ల ఖర్చు తగ్గుతుందని, నేల ఫలవంతత పెరుగుతుందని, పర్యావరణానికి హానికరం కలగదని చెప్పారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో రైతు వేదికలు, ఫీల్డ్ డెమోల్లో నానో యూరియా ప్రయోజనాలను వివరించాలని, నానో యూరియా వినియోగాన్ని పెంపొందించాలన్నారు. ఈ సీజన్ లో 1000 ఎకరాల మునగ సాగు లక్ష్యంగా పెట్టుకోవాలని, ఈ పంట ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం లభిస్తుందన్నారు. మునగ సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేపట్టాలన్నారు. అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ వంటి పర్యావరణహిత చర్యలు రైతులకు విస్తృతంగా పరిచయం చేయాలని, ఇవి పంటల ఉత్పాదకత పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు. అజోల్ల వల్ల పశుగ్రాస సమస్యకు పరిష్కారం దొరకడమే కాకుండా, మట్టిలో మైక్రోబయాలజికల్ జీవ క్రియలు మెరుగవుతాయని వివరించారు. బయోచార్ వాడకం వల్ల నేలలో తేమ నిల్వ పెరిగి, దిగుబడి పెరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డీఎస్ఓ అవధాని శ్రీనివాసరావు, డిపిడి ఆత్మ బి. సరిత, మార్క్ఫెడ్ డిఎం సునీత, సొసైటీ సీఈఓలు, వ్యవసాయ శాఖ ఏ డి ఏ లు, ఏవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కూలీలతో కలిసి వరినాటు వేసిన ఎమ్మెల్యే కోరం



(మొదటి పేజీ తరువాయి...)

పనులలో పాల్గొని వారితో కలిసి భోజనం చేయటంతో వారు ఆనందాన్ని వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , ఎంపీడీవో మల్లీశ్వరి , సీఐ బత్తుల సత్యనారాయణ , ఎస్సై శ్రీకాంత్ , తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు,మహిళా నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే శ్రీరామరక్ష!



- -తల్లిపాలు బిడ్డకు పౌష్టికాహారం
- -ఆగస్ట్ 7 వరకు తల్లి పాల వారోత్సవాలు

**ఇల్లందు, ఆగస్ట్ 1, ప్రజాజ్యోతి:** బిడ్డకు అమ్మ పాలు వరం.... సురక్షితం.... పౌష్టికాహారం... అన్ని పోషకాలు అందించి రోగాల నుండి రక్షించే అమృతం.... పోత పాల కంటే తల్లిపాలు తాగే పిల్లలు బలంగా... తెలివిగా ఉంటారన్నది నిరూపితమైన వాస్తవం... శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో వజ్ర సమానమైన రోగనిరోధక శక్తిని పొందాలంటే తల్లిపాలు పట్టించాల్సిందే.. ఇంతటి విశిష్టత కలిగిన తల్లిపాలను బిడ్డ ఎంత వయస్సు వచ్చే వరకు ఇవ్వాలి...? రోజుకు ఎన్ని సార్లు పట్టాలి. తల్లి పాలు పుష్కలంగా రావాలంటే ఏం తినాలి..? ముర్రుపాలు ఎప్పుడు పెట్టాలి...? చాలా అంశాలపై అందరికీ అవగాహన ఉండదు. తెలియని వారికి తెలియజేస్తూ తల్లిపాల ప్రాముఖ్యతను చాటేందుకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వారోత్సవాలను 7వ తేదీ వరకు నిర్వహించనున్నారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణమైన సంతులిత ఆహారాన్ని అందిస్తాయి. నాణ్యమైన ప్రోటీన్ల ఒమేగా 3, 6.. అలాగే బిడ్డ మెదడు వికాసానికి తోడ్పడతాయి. ఈ పాలలో బిడ్డలకు అవసరమయ్యే విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి. ఇందులో లాక్టోజ్ తో కాలుష్యం నిల్వలు పెరుగుతాయి.. బిడ్డను రక్తహీనత నుండి కాపాడుతాయి. తల్లిపాలతో బిడ్డకు డయేరియా, నిమోనియా వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుకోవచ్చు. క్యాన్సర్, చెవికి సంబంధించిన వ్యాధులు, గుండె జబ్బుల వంటి వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తాయి. ఎలర్జీ, అస్తమా, డయాబెటిస్ వంటి వ్యాధులు ధరి చేరవు. బాల్యం, యవ్వనంలో ఊబకాయం వచ్చే ప్రమాదం తక్కువ. బిడ్డ పుట్టిన గంటలోపు నుండి ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప మరే పదార్థాలు ఇవ్వకూడదు. తల్లి పాలు తేలికగా జీర్ణమవుతాయి. అంతే కాకుండా శుభ్రంగా ఎటువంటి క్రిములు లేకుండా ఉంటాయి. శ్వాసకోస, అలర్జీ- ఆస్తమా, చర్మ వ్యాధుల నుండి రక్షిస్తాయి. బిడ్డ మానసిక వికాసానికి అవసరమైన పోషకాలు అందిస్తాయి. రోజుకు బిడ్డకు 8-10సార్లు పాలు ఇవ్వాలి. ఆరు మాసాల తర్వాత బిడ్డకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలి. రెండేళ్ల వరకు క్రమం తప్పకుండా పాలు పట్టాలి. దీంతో ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉంటుంది. బిడ్డకు పాలిచ్చే సమయంలో తల్లి కొన్నింటిపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలి. బిడ్డను పడుకోబెట్టి, నిలబెట్టి పాలు ఇవ్వకూడదు. పాలిచ్చే సమయంలో కెఫిన్ అధికంగా ఉండే పదార్థాలు, శీతలపానీయాలు తీసుకోకూడదు. ఇది బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. బిడ్డ పుట్టిన మొదటి అరగంట లోపు కళ్లకు వచ్చే పాలను ముర్రుపాలు అంటారు. రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా బిడ్డకు సమతుల్యమైన పోషకాహార పదార్థాలను అందజేస్తాయి. ఇందులో మాంసకృత్తులు విటమిన్ ఏ ఉంటుంది. వ్యాధులు రాకుండా ముర్రుపాలు బిడ్డను జీవిత కాలం కాపాడుతాయి. శిశువు ప్రేగులను శుభ్రం చేసి మొదట మలవిసర్జనకు తోడ్పడతాయి. తల్లులకు సహజంగా బిడ్డకు సరిపడా పాలు రావడం లేదని అనుకోవడం అపోహ మాత్రమే. గర్భిణీగా ఉన్నప్పటి నుండి పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి. పాలు, చేపలు, గుడ్లు, వెల్లుల్లిపాయ, తాజా కూరగాయలు, పండ్లు తగిన మోతాదులో తీసుకోవాలి. ఆహారంలో తీపి పదార్థాలు (స్వీట్ కాదు) ప్రకృతి సహజంగా దొరికే పండ్లు తినాలి. తల్లులు చనుపాలు ఇవ్వడంతో గర్భధారణ తరువాత రక్తస్రావం ప్రమాదం తగ్గడంతో పాటు త్వరగా కోలుకుంటారు. జీవితాంతం ఆరోగ్యంగా ఉంటారు. బిడ్డకు పాలు పట్టడం తో రొమ్ము, గర్భసంచి క్యాన్సర్ లు రావు. తల్లి శిశువుల మధ్య బంధాన్ని పెంపొందిస్తుంది. ఆరు నెలల వరకు రోజుకు ఎనిమిది నుండి పది సార్లు పాలు ఇవ్వాలి. తల్లికి శిశువుకు జ్వరం వచ్చినప్పుడు టీకాలు ఇచ్చినప్పుడు కూడా పాలు పట్టించవచ్చు.

### తల్లిపాల వారోత్సవం క్యాలెండర్ సమీక్ష

ఆగస్ట్ 1న జిల్లా, ప్రాజెక్ట్ స్థాయి ద్వారా మీడియా ప్రచారం చేయనున్నారు. అదేవిదంగా బిడ్డ తినే పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. మండల, సెక్టార్ స్థాయిలో ఏడబ్ల్యూటిలు, ఆశా లు థీమ్ అవగాహన కల్పించనున్నారు. గర్భిణులైన మహిళలు (3వ త్రైమాసికం) 0-6 నెలలు, 6-24 నెలల పిల్లల ఇళ్లు, ఎస్ఏయం, యంఏయం, యంయుడబ్ల్యూ, ఎస్ యుడబ్ల్యూలు పిల్లల ప్రాధాన్యతలను సెక్టార్ సూపర్వైజర్లు, ఏడబ్ల్యూటి లు, ఆశాలు, ఏఎన్ యం లు, పోషన్ బ్లాక్ టీమ్స్ పాల్గొంటాయి. ఆగస్ట్ 2న గ్రామ, వార్డు స్థాయిలో వీహెచ్ఎస్ఎన్డి కార్యాచరణలు ఉంటాయి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు, మహిళలు, పెద్దలు, వార్డు సభ్యులు పాల్గొనవచ్చు. తల్లిపాలు, అనుబంధ ఆహారం ప్రారంభంపై అవగాహన ఇవ్వడం జరుగుతుంది. ఆగస్ట్ 3, 7వ తేదీలలో ఆసుపత్రి స్థాయి చొరవలలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ ప్రసూతి ఆసుపత్రుల్లో సందర్శించి తల్లులకు 1 గంటలో తల్లిపాల ప్రారంభం గురించి అవగాహన కల్పించనున్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై పోస్టర్లు ప్రదర్శన చేయనున్నారు. ఉద్యోగ స్థలాల్లో తల్లిపాల కోసం ప్రైవసీ కార్నర్ ఏర్పాటు చేస్తారు. ఆగస్ట్ 4న అన్నప్రాశన పై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించనున్నారు. 6 నెలలలోపు బిడ్డలకు సరైన సమయంలో అనుబంధ ఆహారం మొదలుపెట్టడం, తల్లిపాలను 2 సంవత్సరాల వరకు కొనసాగించమని ప్రోత్సాహించనున్నారు. ఆగస్ట్ 5న 0-24 నెలల పిల్లల ఇళ్ల సందర్శనలు చేస్తారు. తల్లులకు తల్లిపాలు, బంధం, ఫీడింగ్ ఫ్రీక్వెన్సీ, సరైన స్థితిలో పిల్లను పట్టడం గురించి కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుంది. పాలు కాకుండా ఇతర మార్గాల (సబ్స్టిట్యూట్స్) వాడకాన్ని నిరుత్సహించడం అవగాహనా కల్పిస్తారు. ఆగస్ట్ 7న స్వయం సహాయక సంఘాలతో సమావేశాలలో ఎస్హెచ్జి సభ్యులకు అవగాహన కలిస్తారు. పిల్లల ఆరోగ్యం, తల్లిపాలు, మహిళల సంక్షేమం గురించి వివరించడం జరుగుతుంది. అదేవిదంగా ఇంటింటికి అంగన్వాడీ కౌన్సిలింగ్ పుస్తకం ద్వారా ప్రతి రోజు ఇంటి సందర్శనలు చేస్తారు.

### తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవి: అరుణ కుమారి, సిడిపిఓ ఇల్లందు

ప్రతి ఏటా తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు మొదటి వారంలో నిర్వహించడం జరుగుతుంది. తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టం ఆరోగ్యకరం. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా ప్రతి గర్భిణీ ఇంటిని సందర్శించడం, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది.

## గుడుంబా స్థావరాలపై ఆంధ్రా అధికారుల సంయుక్త దాడులు

**బూర్గంపహాడ్, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రమైన బూర్గంపహాడ్ సరిహద్దున కిన్నెరసాని వాగు సమీపంలో గుడుంబా తయారీ స్థావరాలపై ఆంధ్రా పోలీసు, ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం సంయుక్తంగా దాడులు నిర్వహిం చారు. కుక్కునూరు, జంగారెడ్డిగూడెం, ఏలూరుకు చెందిన పోలీసు, ఆబ్కారీ అధికారులు గుడుంబా తయారీ స్థావరాలపై నిఘా ఉంచి దాడులకు దిగారు. ఈ దాడుల్లో పెద్దమొత్తంలో బెల్లం పానకం డ్రమ్ములు, సారా తయారీ సామాగ్రి స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. కుక్కునూరు, జంగారెడ్డిగూడెం, ఏలూరుకు చెందిన సీఐలు రమేష్బాబు, శ్రీనుబాబు, ఎన్ఫోర్స్మెంట్ సీఐ శ్యామ్ భోగేశ్వర్, పోలీసు, ఎక్సైజ్ సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.



# గిరిజన రైతులపై సింగరేణి అధికారుల జులుం

- అధికారులపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష డిమాండ్




**ఇల్లందు, ఆగస్ట్ 1, ప్రజాజ్యోతి:** మండలంలోని పూసపల్లి సమీపంలో తాత ముత్తాతల నుండి సాగు చేసుకుంటున్న భూమిని సింగరేణి అధికారులు తమ భూమి అంటూ గిరిజన రైతులను దౌర్జన్యంగా వారి వాహనాల్లో దొంగల్లాగా లాక్కెళ్ళటం పట్ల అఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం 21 ఫిట్ ఏరియాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిల పక్ష నాయకులు ఎస్‌ఏ నభి, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, వడ్ల శ్రీను, భాస్కర్, తాండ్ర లక్ష్మీనారాయణ, క్లింట్ రొచ్, రాజు, ఎట్టి హరికృష్ణ లు మాట్లాడుతూ ఓసి పేరిట 21 ఏరియా ప్రాంతాన్ని స్మశాన వాటిక మార్చేందుకు సింగరేణి యాజమాన్యం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టిందని ఆరోపించారు. దశాబ్దాలుగా ఈ ప్రాంతాల్లో నివాసముంటున్న తమను ఖాళీ చేయించేందుకు కుట్ర పొందడంతో పాటు ఎలాంటి సదుపాయాలు కల్పించకుండా ఇక్కడి నుండి తరలించేందుకు సింగరేణి యాజమాన్యం ప్రయత్నిస్తుందని విమర్శించారు. రెండు రోజుల క్రితం ఈ ప్రాంత గిరిజన రైతులు పొలంలో వ్యవసాయ పనులు చేస్తున్న క్రమంలో సింగరేణి అధికారులు వారి వాహనంలో వచ్చి ఆ రైతులను దౌర్జన్యంగా వాహనం లెక్కించుకొని వారి కార్యాలయానికి తీసుకువెళ్లి అక్కడి నుండి తహాసిల్దార్ కార్యాలయానికి తరలించారని తెలిపారు. ఓసి కోసం సేకరించిన భూమిలో ఏడుగురు రైతులకు నోటీసులు ఇచ్చారని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా శంకర్ ను దౌర్జన్యంగా సింగరేణి అధికారులు అదుపులోకి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ కులం పేరుతో దూషించారని ఆరోపించారు. వాస్తవానికి వీరందరి దగ్గర రెవెన్యూ అధికారులు ఇచ్చినటువంటి పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నాయని వీటికి రైతుబంధు సైతం వస్తుందని అయినప్పటికీ సింగరేణి అధికారులు ఈ భూమి తమదంటూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తక్షణమే, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని మాకు న్యాయం చేయడంతో పాటు సింగరేణి అధికారులపై పోలీసులు వేధింపులు అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతు కుటుంబ సభ్యులతో పాటు ఓసి ప్రభావిత ప్రాంత ప్రజలు, అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

## 150 మునగ మొక్కలు నాటిన వైద్య సిబ్బంది

- ఏరియా ఆసుపత్రిలో వనమహోత్సవంలో ఎమ్మెల్యే





**ఇల్లందు, ఆగస్ట్ 1, ప్రజాజ్యోతి:** మునగ చెట్టుకున్న విశిష్టత, ఆరోగ్యానికి సంబంధించిన ఉపయోగాలు, ఔషధ గుణాలు గురించి జిల్లా కలెక్టర్ స్ఫూర్తి తో ఇల్లందు ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం వైద్య సిబ్బంది 150 మునగ మొక్కలు నాటారు. మునగతో పాటు ఆసుపత్రిలో ఖాళీ ప్రదేశంలో ఉసరి, దాని మ్మ, నిమ్మ మొక్కలను సైతం నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసీహెచ్ఎస్ డాక్టర్. రవిబాబు లు మాట్లాడుతూ మునగలో ఎన్నో మంచి ఔషధ గుణాలు ఉన్నాయని, రోగనిరోధక శక్తిని పెంచుతుందన్నారు. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుం దని, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు. బరువు తగ్గడానికి సహాయపడుతుందని, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, జుట్టు పెరుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం అదనపు ఆపరేషన్ థియేటర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్. హర్షవర్ధన్, ఆర్ఎంఓ డాక్టర్. రామ్ నివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి వద్ద రోడ్డు వెడల్పు చేయాలని టీడీపీ డిమాండ్



**భద్రాచలం టౌన్, ఆగష్టు 1(ప్రజాజ్యోతి) :** భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పరిధిలో సిసి రోడ్డుపై ఏర్పడుతున్న సమస్యలపై తెలుగు దేశం పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే అంబులెన్సులు, ఇతర అత్యవసర వాహనాలకు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. రహదారి ఇరుకుగా ఉండటంతో ఎమర్జెన్సీ సేవలు ప్రభావితమవుతున్నాయని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలంటే, వెంటనే ఆ సిసి రోడ్డును విస్తరించి, వెడల్పు చేయాలని అధికారులు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు, తెలుగు దేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, కుంచాల రాజారాం, పల్లింటి దేశప్ప, అభినేని శ్రీనివాసరావు ఇంకా కొడాలి చంటి, రేపాక రాంబాబు, కొండవీటి అశోక్, కానమిల్లి రాఘవ, గున్నం రమేష్ బాబు, భాష్యం రమణ, నూతలపాటి దాసయ్య రాజమండ్రి అచ్యుత కొండవీటి చిరంజీవి కొండవీటి రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల అభయం సేవా కార్యక్రమం



**భద్రాచలం టౌన్, ఆగష్టు 1 (ప్రజాజ్యోతి):** దివంగత నేత, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి 54వ జయంతిని పురస్కరించుకొని, ఆమె స్మారకం గా ఏర్పాటు చేసిన కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో, శుక్రవారం మధ్యాహ్నం భద్రా చలం పట్టణంలోని ప్రభుత్వ గిరిజన వికాసం స్పెషల్ స్కూల్ మానసిక విక లాంగుల పాఠశాల నందు దివ్యాంగుల అభయం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కుంజా ధర్మారావు, చినబాబు దొర, ఆవుల సుబ్బారావు, రామ్మోహన్ రావు, నిఖిల్ తదితరులు పాల్గొని, దివంగత నేత కుంజా సత్యవతి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

## ప్రకృతి విపత్తులపై అవగాహన ఉండాలి

- పినపాక తహసిల్దార్ గొంది గోపాల కృష్ణ



**పినపాక, ఆగష్టు 01(ప్రజాజ్యోతి ):** వర్షాకాలం దృష్ట్యా గోదావరి, వాగుల పరిసరాల్లోని ప్రజలకు ప్రకృతి విపత్తులపై అవగాహన ఉండాలని పినపాక తహసిల్దార్ గొంది గోపాల కృష్ణ తెలిపారు. శుక్రవారం ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులతో కలిసి టి.కొత్తగూడెం గ్రామంలో అవగాహన కల్పించారు. వర్షాలు భారీగా కురిసి వరదలు సంభవించిన సమయంలో ముందస్తు జాగ్రత్తలు తెలియజేశారు. వరదల నుం చి బయటపడే విధానం ప్రయోగా త్మకంగా వివరించారు. అగ్నిప్రమాదాలు సంభ వించిన సమయంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో తెలిపారు. కార్యక్రమంలో ఆర్. ఐ రమేష్, రెవెన్యూ సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ రాసిన చట్టాలను అమలు చేస్తున్న సుప్రీంకోర్టు



**ఇల్లందు, ఆగస్ట్ 1, ప్రజాజ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన చట్టాలను అమలు చేస్తున్న సుప్రీంకోర్టును తప్పుబట్టిన మాల మహానాడు నేతలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని టిఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీలోని 59 కులాలకు న్యాయం జరగాలన్న ఆకాంక్షతో గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎస్సీలోని 59 ఉపకులాల వారికి ప్రయోజనం చేకూరాలని, రాజ్యాంగ ఫలాలు వారికి కూడా అందాలని, గొప్ప లక్ష్యంతో ఎస్సీ వర్గీకరణకై అలుపెరుగని పోరాటం చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఎన్నో ఒత్తిళ్లు తీసుకొచ్చి దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి, మెప్పించి, ఎస్సీ లోని కొన్ని కులాలకు అన్యాయం జరుగుతున్న మాట వాస్తవమని, ఎస్సీలోని ఒక మాల సామాజిక వర్గం వారే లబ్ధి పొందుతున్నారని గ్రహించిన రాజకీయ పార్టీలు, పెద్దలు భారత ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు వారి కమిటీల తరఫున ఎస్సీ వర్గీకరణ జరగాలని, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా లేఖలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం అందించడమే కాకుండా అన్ని వర్గాల ప్రజల ఆర్థికంగా సహకారంతో ముందుకు నడుస్తున్న తరుణంలో మాల లోని కొంత మంది కుట్రదారులు సుప్రీంకోర్టులో తప్పుడు దావాలను వేసి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించవద్దని కోరడం ఏమిటని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ పోరులో మాలల స్వార్థానికి, వర్గీకరణ యుద్ధంలో ఎంతోమంది మాదిగ బిడ్డలు బలి కావాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాల మహానాడు నేతలు ఎన్నో కుట్రలు చేస్తున్న వాటిని చేదించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు కూడగట్టుకొని సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూల తీర్పును సాధించిన ఆగస్టు 1వ తేదీని విద్రోహ దినంగా ప్రకటించడాన్ని తెలంగాణ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు నాయకత్వంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ తరఫు నుంచి తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మాల మహానాడు నేతలు భారతదేశ సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం తీర్పును తప్పు పట్టడం సరికాదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఎస్సీ వర్గీకరణ దేశంలో అన్ని రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత జరిగి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## విద్యార్థుల వర్షాకాలంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

- మొబైల్ మెడికల్ ఆఫీసర్ అనిల్ కుమార్



**పినపాక, ఆగష్టు 01 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు వర్షాకాలంలో ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని మొబైల్ మెడికల్ ఆఫీసర్ అనిల్ కుమార్ సూచించారు. శుక్రవారం పినపాక మండల పరిధిలో గల ఐలాపురం మినీ గురుకుల పాఠశాలలో మొబైల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేయవద్దని పలు సూచనలు చేశారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## 62 శాతం ఉత్పత్తి సాధించిన ఇల్లందు ఏరియా



**ఇల్లందు, ఆగస్ట్ 1, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు జులై నెలకు నిర్దేశించిన 2.13 లక్షల టన్నులకు గాను 1.33 లక్షల టన్నులతో 62 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని ఏరియా జియం వీసం. కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులకు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. 0.11 లక్షల టన్నుల బొగ్గు ను రైల్వే మార్గం, 0.58 లక్షల టన్నులు రోడ్డు మార్గం, ఆర్.సి.హెచ్.పి ద్వారా 0.42 లక్షల టన్నులతో 1.10 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందన్నారు. జూలై నెలలో 3 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామన్నారు. ఇల్లందు ఏరియాకు కేటాయించిన 10.48 లక్షల వార్షిక బొగ్గు లక్ష్యానికి గాను 8.85 లక్షల టన్నులతో 84 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, యూనియన్ నాయకులు, ఉద్యోగుల ను జియం అభినందించారు.

## నేడు పినపాకలో ఎమ్మెల్యే పాయం పర్యటన



**పినపాక, ఆగష్టు 01(ప్రజా జ్యోతి) :**రేపు పినపాక మండలంలో ఎమ్మెల్యే పాయం పర్యటిస్తారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామనాథం ఒక ప్రకటనలో తెలియజేశారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల పరిధిలోని ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో మధ్యా హ్నం రెండు గంటలకు నూతన రేషన్ కార్డులు అందజేయడంతో పాటు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తారని తెలియజేశారు. కాంగ్రెస్ నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు హాజరుకావాలని ఆయన కోరారు.

## సూర్జిత్ ఆశయాలను ముందుకు తీసుకుపోదాం

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి



**భద్రాచలం టౌన్, ఆగష్టు 1(ప్రజాజ్యోతి) :**మార్క్సిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణంలో ముఖ్య నాయకుల్లో ఒకరైన కామ్రేడ్ హరికిషన్ సింగ్ సూర్జిత్ 17వ వర్ధంతి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా కామ్రేడ్ హరికిషన్ సింగ్ సుర్జిత్ చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మార్క్సిస్టు పార్టీ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కామ్రేడ్ సుర్జిత్ కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశంలో మతతత్వ పార్టీలకు వ్యతిరేకంగా లౌకిక ప్రజాతంత్ర ఐక్య సంఘటన నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించాలని అన్నారు. 2004లో సిపిఎం పార్టీ మద్దతుతో ఆనాడు కాంగ్రెస్ యూపీఏ మొదటి ప్రభుత్వం ఏర్పడిందని ఆ ప్రభుత్వం ఏర్పాటులో కామ్రేడ్ సుర్జిత్ కీలక పాత్ర పోషించారని అన్నారు. కామ్రేడ్ సుర్జిత్ అఖిల భారత స్థాయిలో ఏఐకేఎస్ ఉద్యమాన్ని నిర్మించారని అన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగ పోరాటాలను బలోపేతం చేశారని పేర్కొన్నారు. నేడు దేశంలో నెలకొన్న మతోన్మాద పోకడలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఐక్యం చేసి ఉద్యమించడం ద్వారా కామ్రేడ్ సుర్జిత్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, యలమంచి వంశీకృష్ణ,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, నకిరేకంటి నాగరాజు, కోరాడ శ్రీనివాస్, సంద్ర భూపేంద్ర, ఎస్ అజయ్ కుమార్, శాఖ కార్యదర్శి జి నాగలక్ష్మి, నాయకులు మురళీకృష్ణ, దేగల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## 14వ వేతన ఒప్పంద కోర్కెల పత్రం ఐటీసీకి అందజేత

**బూర్గంపహాడ్, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):**ఐటీపీ పీఎస్పీడీ కార్మిక సంఘం ఎన్నికల్లో రెండుసార్లు గెలుపొందిన టీఎన్టీయూసీ మిత్రపక్షాలు 14వ వేతన ఒప్పందం కోసం కోర్కెల పత్రాన్ని శుక్రవారం ఐటీసీ యూనిట్ హెడ్ శైలేందర్సింగ్, హెచ్ఆర్ మేనేజర్ శ్యామ్ కిరణ్ కు గుర్తింపు సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కనకమేడల హరిప్రసాద్, గాదె రామకోటిరెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మంచి వేతన ఒప్పందం చేయడం వల్ల వరుసగా రెండుసార్లు కార్మికులు గెలిపించారని, కార్మికులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా మంచి వేతన ఒప్పందం చేసేలా ఒప్పంద కోరికల పత్రం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు గల్లా నాగభూషయ్య, చావా మహేశ్వరరావు, ఎండి. అజీజ్, కార్యవర్గ సభ్యులు జీవన్రెడ్డి, కరి రాజేంద్రప్రసాద్, నాగూర్వలి, సంజీవరావు, కుందేటి శ్రీనివాసరావు, పోటు నరేష్, హెచ్ఆర్ మేనేజర్లు ప్రసాదాయ్, మురళి, విశ్వనాథ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు

- షీ టీమ్స్, ఏ హెచ్ టి యు కార్యాలయాల్ని సందర్శించిన ఎస్పీ






**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి సత్వర న్యాయం చేయడానికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన టి జి డబ్ల్యు ఎస్ డబ్ల్యు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లిలో గల షీ టీమ్స్, ఏ టి హెచ్ యు కార్యాలయాలను ఎస్పీ సందర్శించారు. మహిళలపై లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బ్లాక్మెయిలింగ్ వంటి ఇబ్బందులు ఎదుర్కునే మహిళలు షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని సూచించారు. జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 87126 82131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేయాలని, ఫిర్యాదు దారుడి వివరాలు గొప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేసారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే నిందితుడికి కౌన్సెలింగ్ ఇస్తామని, పరిస్థితిని బట్టి కేసు నమోదు చేస్తామన్నారు. బాలికలకు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్స్ ను సంప్రదించాలని తెలియజేసారు. జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో, రైల్వేస్టేషన్, బస్టాండ్లు, కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధిస్తూ మహిళలకు అండగా నిలవాలని ఆదేశించారు.మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం, వారితో వెట్టిచాకిరీ చేయించడం, వ్యభిచారంలోకి లాగడం, బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా ఏ టి హెచ్ యు సిబ్బంది భాధ్యతగా పనిచేయాలని అన్నారు. ఇటువంటి నేరాలు జరగ కుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏ టి హెచ్ యు, షీ టీం సిబ్బంది నిరంతరం సంచరిస్తూ ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం సీఐ రాము, ఏఎస్సై నాగయ్య, షీ టీం సభ్యులు మల్లికాంబ, రాంబాబు పాల్గొన్నారు.

## అడవిరామవరం గ్రామంలో వైద్య శిబిరం

- వైద్యఅధికారి.సంఘమిత్ర



**ఆళ్ళపల్లి. ఆగస్టు1.ప్రజాజ్యోతి:**ఆళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 12 కిలో మీటర్లు సరైన రహదారి కూడాలేని మారుమూల ప్రాతం అయిన అడవి రామవరం గ్రామంలో ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి. మందులు పంపిణీ చేయడం జరిగింది అలాగే ఫ్లడ్ ఎఫెక్ట్ ఏరియాస్ లో ఉన్న గర్భిణీ స్త్రీలకు తగిన జాగ్రత్తలు వారిని సురక్షితంగా దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి తరలించాలని చెప్పడం జరిగింది. ప్రతి గర్భిణీ స్త్రీ తో నేరుగా మాట్లాడి వారి యొక్క ఆరోగ్య క్షేమ సమాచారాలు తెలుసుకోవడంతో పాటు న్యూట్రిషన్ గురించి మంచి పోషకాహారం తీసుకోవాలని చెప్పడం. సీజనల్ వ్యాధులు దోమలు. కలుషిత త్రాగునీరు కారణంగా జ్వరాలు ఎక్కువగా వస్తుంటాయి కాబట్టి ప్రతి ఒక్కరు కూడా జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని వైద్యం తీసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది పరిసరాల పరిశుభ్రత గురించి. వ్యక్తిగత ఆరోగ్యం గురించి కూడా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డాక్టర్ సంఘమిత్ర. టి రమాదేవి హెల్త్ ఎడ్యుకేటర్. ఎం నరేష్ హెల్త్ అసిస్టెంట్.శ్రీధర్ బాబు హెల్త్ అసిస్టెంట్.ఎం ఎల్ హెచ్ పి రేవతి.ఏఎన్ఎం సావిత్రి. ఆశ కార్యకర్త సమత గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

## ఇంటి పరిసరాలలో వర్షపు నీటిని నిల్వ ఉంచవద్దు




**ఇల్లందు, ఆగస్ట్ 1, ప్రజాజ్యోతి:** ఇంటి పరిసరాలలో వర్షపు నీటిని నిల్వ ఉంచవద్దని మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ సూచించారు. వందరోజుల ప్రణాళిక, ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు దాసరిగడ్డ ఏరియాలో దోమల నివారణకు స్ప్రేయింగ్ చేశారు. కమిషనర్ మాట్లాడు తూ ఇంటి చుట్టూ వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమల సంచారం పెరిగి జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లాల్య, జవాన్ ప్రకాష్, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వలన మాలలకుజాతి కి అన్యాయం



**టేకులపల్లి,ఆగస్టు01, ప్రజాజ్యోతి :** అంబేద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయడాన్ని జాతీయ మాల మహానాడు మండల కమిటీ అధ్యక్షులు కర్లపూడి సుందర్ పాల్ ఆధ్వర్యంలో శుక్రవారం సులానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వలన మాలలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వారు ఆరోపించారు. ఆగస్టు 1వ తారీకు బ్లాక్ డే గా నిర్వహిస్తామని తెలిపారు. ఏకపక్ష రోస్టర్ విధానంలో మాలలకు అన్యాయం చేసే దిశగా ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో నెంబర్ 99 తీసుకొచ్చి మాల జాతి నిర్వీర్యం చేసే విధంగా కుట్రలు చేస్తున్నారని వారు ఆరోపించారు. మెడికల్ సీట్లు, ఇంజనీరింగ్ లో రోస్టర్ విధానం ఆపివేసి జీవో నెంబర్ 99 ని రద్దు చేయడం వలన విద్యార్థుల భవిష్యత్తు బాగుపడుతుందని తెలిపారు. ఎస్సీ త్రీ కేటగిరి రూటర్ పాయింట్లు తగ్గించాలి అని వారు డిమాండ్ చేశారు. మాలల ఉనికి లేకుండా చేసిన కుట్రలను రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై పునర్ ఆలోచన చేయాలని లేనిపక్షంలో పోరాటాల దిశగా పయనిస్తామని వారు తెలిపారు. రాజకీయం స్థానాల్లో కూడా మాలలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాజు, తోడేటి యాకోబ్,మాలప్రోలు జయరాజు, ఉండేటి దేవరాజు, శ్రీరాములు, చెన్నయ్య, యువ నాయకులు సందీప్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ కి అర్హత సాధించిన మహాత్మా జ్యోతిరావు పూలే విద్యార్థులు



**టేకులపల్లి,ఆగస్టు01, ప్రజాజ్యోతి:** ప్రతి సంవత్సరం బీసీ గురుకుల ఆధ్వర్యం లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే "స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్"కి స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే టేకులపల్లి బాయ్స్ పాఠశాల నుండి ఏకంగా ఎనిమిది మంది విద్యార్థులు సిహెచ్. రాకేష్,బి.నాగసాయి, ఎస్. కార్తిక్, బి.ఈశ్వర్, జి. వర్షిత్, ఏ. అజయ్, ఎస్. సాయి కుమార్, పి. శివతేజ అర్హత సాధించారు. వీరిని ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజనల్ కో–ఆర్డినేటర్ సిహెచ్. రాంబాబు , పాఠశాల ప్రిన్సిపాల్ సప్పిడి రవిందర్ , వైస్ ప్రిన్సిపాల్ వెంకన్న, వార్డెన్ రవిలాల్ ఉపా ధ్యాయ బృందం అభినందించారు. సీటు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# సింగరేణి పాఠశాలను సందర్శించిన సెక్రటరీ





**ఇల్లందు, ఆగస్ట్ 1, ప్రజాజ్యోతి:** సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ (ఎస్సీఈఎస్) సెక్రటరీ మురళీధర్ రావు, పాఠశాల కరస్పాండెంట్, డీజీయం (పర్సనల్) అజ్మీర తుకారాం లు శుక్రవారం ఇల్లందు సింగరేణి ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాలు, నిర్వహణ వ్యవస్థను పరిశీలించారు. ప్రతి తరగతి గదిని సందర్శించి, విద్యార్థుల సామర్థ్యాలను, వారి ప్రదర్శనలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధనా విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను సందర్శించి, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.పాఠశాల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేప చెట్లను నాటి విద్యార్థులకు ప్రకృతితో మమేకం అవ్వాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ మొక్కల వృద్ధిని పర్యవేక్షించాలని, అందరూ సహకరించాలని కోరారు. అనంతరం ప్రైమరీ పాఠశాలను సందర్శించి, పాఠశాల పరిసరాలు, ఆట స్థలాన్ని పరిశీలించారు. హాజరును పెంచే దిశగా ప్రయత్నాలు చేయాలని, మంచి బోధనా విధానాలను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ యం బి. శ్రీనివాసరావు, అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జ్ బి. శ్రీనివాసరావు, ప్రైమరీ ఇంచార్జ్ ఎస్.కె. గౌస్, సీనియర్ ఉపాధ్యాయులు బి. రవీందర్, ఎస్జిటి జి. ధనలక్ష్మి, స్కౌట్ మాస్టర్ జి. మహేష్ కుమార్, ఉపాధ్యాయులు టి. ఉషా రాణి, హేప్సీబా తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే కోరం

- ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన,పలు అభివృద్ధి కార్యక్రమాలు
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు కంపెనీ





**టేకులపల్లి,ఆగష్టు01,ప్రజాజ్యోతి:** మండలంలోని పలు గ్రామాల్లో పండగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఆడపడుచులు హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఎన్నో ఏళ్లుగా నెరవేరని పేదోని సొంత ఇంటి కల నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని ఆనందాన్ని వ్యక్తం చేసారు.పర్యటనలో భాగంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు వారి గ్రామంలోనే పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , మండల అధ్యక్షులు దేవా నాయక్,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజినీ,ఎంపీడీవో మల్లేశ్వరి,మార్కెట్ చైర్మన్ రాంబాబు,సీఐబత్తుల సత్యనారాయణ,ఎస్సై శ్రీకాంత్,హౌసింగ్ ఏఈ గణేష్,పిఆర్ ఏఈ నవీన్ , ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మెంగిలాల్,పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్,వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్,లక్కినేని శ్యామ్, భద్రు,బండ్ల శ్రీనివాస్, మధురెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్,శ్రీను, బొడ్డు అశోక్, చందర్ సింగ్,అజ్మీర శివ,మూడ్ సంజయ్, ధర్మయ్య,పెరుగు వెంకన్న, సుభాష్ చంద్ర బోస్, కోటేశ్వరావు, లక్ష్మయ్య, మురళీ,బానోత్ సరోజినీ,సరి లాల్, ముచ్చా సుధాకర్, విజయ్, సక్రు, భూక్యాశంకర్, భూక్యా ఈశ్వర్, మూడ్ గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలకై పోరాడుదాం



**టేకులపల్లి,ఆగస్టు 01, ప్రజాజ్యోతి:**తెలంగాణ ప్రగతిశీల భవన,ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్టియు) టేకులపల్లి ఏరియా జనరల్ బాడీ సమావేశం టేకులపల్లి లో ధరవత్ బావుసింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన,ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి అనురాధ . ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) జిల్లా కార్యదర్శి రావూరి ఉపేందర్ రావు ఐ ఎఫ్ టి యు టేకులపల్లి ఏరియా కార్యదర్శి డి. ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పదకాల కోసం పోరాటం నిర్వహించాలని పిలుపుని చారు. సంక్షేమ పథకాల అమలు కోసం కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మికుల నుండి సెసు పేరుతో వసులు చేస్తున్న కోట్లాది రూపాయలను ప్రభుత్వాలు కొల్లగొడుతున్నాయని కార్మికుల శ్రేయస్సు కోసం అవి ఉపయోగించడం లేదని అన్నారు కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన బోర్డులో అనేక లోపాలు ఉన్నాయని వాటిని సరిచేసి సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు అందమైన భవనాలు కడుతూ రంగులు వేస్తూ వారికి మాత్రం ఉండటానికి ఇల్లు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు కావున తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు మొదటి ప్రధాన్యతలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడు లేబర్ కార్డు చేయించుకుని ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవాలని అన్నారు.55 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బండారి మధు,పెనక సత్యనారాయణ,ఈసం కార్తీక్, మెండు వినోద్ ఆత్మకూరి శ్రీను, బండారి శ్రీను,కానుగుల వెంకన్న,జక్కుల వెంకన్న,బావుసింగ్, లక్ష్మణ్,నరసింహారావు,తాళ్లపల్లి శోభన్,ఈసం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతి



**ఆళ్ళపల్లి.ఆగస్టు1.ప్రజాజ్యోతి :** మండల పరిధి అనంతోగు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చెక్ డ్యాం వద్ద శుక్రవారం చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సోమేశ్వ ర్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గుండాల మండలం, మామ కన్ను గ్రామానికి చెందిన కల్తీ ప్రవీణ్ ప్రకాష్ చేపల వేటకు వెళ్లి చెక్ డ్యాం లో ఉన్న నీళ్లలో వలవేసి,వల తీయడానికి నీళ్లలో దిగడంతో ఆ చేపల వలె తనకు యమ పాశమై చుట్టుకుని మృతి చెందాడు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**బూర్గంపహాడ్, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి) :**రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని ముసలిమడుగు వద్ద చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకా రం... సొందెళ్ల రామాపురం గ్రామానికి చెందిన డేగల కోటేశ్వరరావు(35) తాపీమేస్త్రిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఉదయం పనికి వెళ్లి మధ్యాహ్నం భోజన సమయంలో ద్విచక్రవాహనంపై ఇంటికి వెళుతుండగా ముసలిమడుగు వద్ద గేదె అడ్డురావడంతో అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేవస్థానం అకౌంట్స్ వివరాలు ఆన్లైన్లో సంక్షిప్తం

**భద్రాచలం, ఆగస్టు 1,ప్రజాజ్యోతి :**భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి సంబంధించి అన్ని రికార్డులు గతంలో రాతపూర్వకంగా జరిగేవి. అయితే ఆలయ ఈవో రమాదేవి మరో అడుగు ముందుకేసి దేవస్థానానికి సంబంధించిన అన్ని రికార్డుల వివరాలు ఆన్లైన్లో పొందుపర్చేలా ఫైనాన్సియల్ మాడ్యూల్ క్రియేట్ చేసి దానిద్వారా రికార్డుల వివరాలు, ఇతర వివరాలు అన్నీ ఆన్లైన్లో పొందుపరిచేలా జరిగేలా చర్యలు చేపట్టారు. శుక్రవారం ఆన్లైన్లో పొందుపర్చిన దేవస్థానం రికార్డుల వివరాలను పరిశీలించారు. ఈ విధానంతో భవిష్యత్లో ఎలాంటి ఆర్థికపరమైన వ్యవహారాల్లో ఎలాంటి అవకతవకలు, పొరపాట్లు, లోటుపాట్లు జరగకుండా పకడ్బంధీగా ఉంటుందని ఈవో ఈ చర్యలు చేపట్టడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## తండ్రి జ్ఞాపకార్థంగా రైతు వేదికకు వాటర్ మిషన్ వితరణ

- కుమారుడు.వినోద్ కుమార్




**ఆళ్ళపల్లి.ఆగస్టు1.ప్రజాజ్యోతి :**జిన్నాలగూడెం గ్రామానికి చెందిన కొమరం నర్సింహారావు. ఇటీవల కాలంలో చనిపోవడం జరిగింది వారి తండ్రి పై ప్రేమతో తండ్రి పేరుతో జ్ఞాపకార్థంగా సుమారు 12000రూపాయల విలువ గల వాటర్ మిషన్ మర్కోడు రైతు వేదికకు వారి కుమారుడు కొమరం వినోద్ కుమార్ ఇవ్వడం జరిగింది. మృతుడి భార్య కొమరం అనుసూర్య, గ్రామ పెద్దలు కొమరం వెంకటేశ్వర్లు, పాయం నర్సింహారావు, కొమరం సాగర్ ,కొమరం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 5న కొత్తగూడెంలో జరిగే యుయస్పిసి ధర్నాను జయప్రదం చేయండి

- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్



**టేకులపల్లి,ఆగష్టు01,ప్రజాజ్యోతి:** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి (యుయస్పిసి) మూడు దశల పోరాట కార్యక్రమాల్లో భాగంగా ఆగస్టు 5న కొత్తగూడెంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారం ప్రధానోపాధ్యాయులు డి.జగన్ చే జరిగిన యూఎస్పిసి మూడు దశల పోరాట కార్యక్రమాల కరపత్రాల ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. పిఆర్సి నివేదికను వెలువరించి వెంటనే జూలై 2023 నుండి పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులతోపాటు బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని అన్నారు.అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూలును ప్రకటించాలని డిమాండ్ చేశారు.గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో పండిట్, పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని అన్నారు.డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలని,జీవో నెంబర్ 25ను సవరించి,ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు,40 మంది పిల్లలు దాటితే ఐదు గురు టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలని, పెండింగ్లో ఉన్న ఐదు డిఏ లలో కనీసం రెండు ఇవ్వాలని,ఎన్నికల ముందు ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దు పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని,రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలని,కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని, బేసిక్ పే ప్రకటించాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సిఆర్టిలకు బేసిక్ పే ఇచ్చి రెగ్యులర్ చేయాలని,మోడల్ స్కూల్ టీచర్లకు 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని,కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆగస్టు 5న కొత్తగూడెం బస్టాండ్ ఎదురుగా గల చిల్డ్రన్స్ పార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి పి.సమ్మయ్య, ఉపాధ్యాయులు బి.వాల్యా, ఎ.కిషన్, కె.ఎర్రయ్య, ఎం.శ్రీనివాసరావు, డి.వీరన్న, బి.వీరన్న, టి.రామారావు, కె.భిక్షమయ్య, ఎం.రాంబాబు, ఈ జానయ్య పాల్గొన్నారు.

## ఎరువుల షాపులు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు



**టేకులపల్లి,ఆగష్టు01,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి వి.బాబురావు ,డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సరిత ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో టేకులపల్లి ,కోయగూడెం, కొత్తతండ గ్రామాల్లో ఎరువుల షాపులలో ఆకస్మికగా తనిఖీలు నిర్వహించారు. స్టాక్ పట్టికలను, రికార్డు బుక్కులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఎరువుల దుకాణా యజమాన్యులు రైతులకు పై మందులు గాని,ఎరువు అమ్మితే ఎట్టి పరిస్థితుల్లో రసీదు ఇవ్వాలని తెలిపారు. ఎక్స్పైస్ డేట్ అయిపోయిన వాటిని రైతులకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యూరియా అధిక ధరల కామ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. షాప్ లైసెన్స్ ను రద్దు చేసే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం టేకులపల్లి ఏ కాలనీ తండా బానోత్ సుధాకర్ వరి పొలంలో అజోల్లా లను జిల్లా అధికారులు పొలంలో వదిలారు. అజోల్లా పొలంలో వదలడం వలన ఒక యూరియా బస్తా అంతా వరి పొలానికి బలం వస్తుందని వారు తెలిపారు. ఎరువులను తగ్గించి కృత్రిమంగా పంటలు పండించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో అన్నపూర్ణ, ఏ ఈ ఓ లు భాగ్యశ్రీ, ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

## వికలాంగులు,వితంతువులు, వృద్ధుల పెన్షన్ పంచకపోవడం బాధాకరం

- వీహెచ్పిఎస్ జిల్లా ఇన్చార్జ్ మచ్చ ఏడుకొండలు



**టేకులపల్లి,ఆగష్టు01, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలో ఇల్లందు నియోజకవర్గ స్థాయి విహెచ్పిఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సన్నాక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ మచ్చ ఏదు కొండలు మాదిగ హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు 20 నెలలు గడువస్తున్న వికలాంగుల వితంతువుల వృద్ధుల పెన్షన్ పెంచకపోవడం బాధాకరమని ఎమ్మెల్యేలు ఎంపీలు వాళ్ల జీతాలు పెంచుకున్నారు. నెలనెలామొదటి వారం లో తీసుకుంటూ వితంతు వికలాంగుల పెన్షన్ ప్రతి నెల మొదటి వారంలో ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. అడిగితేనే అమ్మా అయినా అన్నం పెడుతుందని అన్నారు. పోరాడుతెనే మన పెన్షన్ పెరుగుతుందని అన్నారు. ఆగస్టు 13వ తారీకు హైదరాబాదులో జరుగు వికలాంగుల మహాగర్జన జయప్రదం చేయాలని అందుకు వికలాంగులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈనెల పదో తారీకు ఇల్లందులో జరుగు సన్నహాక సమావేశానికి వికలాంగులు పెద్ద ఎత్తున హాజరు కావాలని మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో దామర్ల సర్వేశ్, బుట్టి నరేష్, అమ్మి, వాంకుడోత్ కృష్ణ, మెంతిన వసంతరావు, జనక ఇస్తారి, కొండలరావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పించండి.. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం



**అశ్వారావుపేట, ఆగస్టు 01, ప్రజాజ్యోతి:** మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో పరిపాలనాపరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలను కల్పించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ అన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీకి నూతన మున్సిపల్ కమిషనర్ గా నియమితులైన నాగరాజును సిపిఐ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిస్థితులను కమిషనర్ కు వివరించిన వారు నూతనంగా మున్సిపాలిటీగా ఏర్పడినందున ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గన్నీన రామకృష్ణ, పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, సీనియర్ నాయకులు సయ్యద్ రజ్వి ,చీపుర్ల సత్యవతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్ద సూర్యకుమారి, షేక్ రసూల్ బి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఇబ్బందులు పట్టవా ...?

- ప్రకటనలకే పరిమితమవుతున్న మంత్రుల,అధికారుల మాటలు
- రైతులకు అవసరమైన ఎరువులు వెంటనే సరఫరా చేయాలి... గోకినేపల్లి ప్రభాకర్... సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి




**అశ్వారావుపేట, ఆగస్టు 01, ప్రజాజ్యోతి:** ప్రభుత్వంలోని మంత్రులకు అధికారులకు రైతులు ఇబ్బందులు పట్టడం లేదని వారి మాటలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ అన్నారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల నాయకులు అశ్వారావుపేట తాహాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, డిప్యూటీ తాహాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని రైతులకు అవసరమైన యూరియా డిఏపి ఇటువంటి కొరత లేకుండా సరఫరా చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెల్లవారుజాము నుంచే సహకార సంఘాల, డిసిఎంఎస్ కేంద్రాల వద్ద పాస్ బుక్ లు పట్టుకొని కిలోమీటర్ల దూరం గంటల తరబడి లైన్ లో వేచి ఉంటున్నారన్నారు. ఎకరానికి ఒకటి లేదా రెండు బస్తాలు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకుంటున్నారన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లినడ్డ కు విజ్ఞప్తి చేసిన ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి బాడీస లక్ష్మణ్, పివైఎల్ మండల కోశాధికారి కంగాల వెంకటేష్, ఏఐయుకేఎస్ మండల నాయకులు కంగాల కన్నయ్య ,పండా ముత్యాలు, మిరియాల నాగేశ్వరరావు, సోయం రాజులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ ఆళ్ళపల్లి జేఏసీ



**ఆళ్ళపల్లి. ఆగస్టు1. ప్రజాజ్యోతి :** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పై లంబా డీలు సుగాలీలు బంజారాలకు చెందిన తెగల నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం ఆళ్ళపల్లి జేఏసీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని వలస లంబాడి బంజారులను ఎస్టి హోదా నుంచి తొలగించాలని జేఏసీ కమిటీ సభ్యులు డిమాండ్ భద్రాచల ఎమ్మెల్యే తెల్ల వెంకటరావును విమర్శించే అర్హత ఈ లంబాడి బంజారా సుగాలి తెగలు లేదని స్పష్టం చేయడం జరిగింది 1976లో ఎలాంటి కమి షన్ లేకుండా దొడ్డిదారిలో చేరిన విద్య రాజకీయంగా ప్రభుత్వ కొలువులో లబ్ధి పొం దుతూ ఆదివాసులను అన్యాయానికి గురి చేస్తున్నారు గుర్తించిన ఆదివాసి ముద్దు బిడ్డ ప్రజాప్రతినిధిగా ఆదివాసి తరపున ఓదార్ సొసైటీ మెంబర్ సుప్రీం కోర్టును ఆశ్రహించారు అని గుర్తు చేశారు అలాగే 1976లో ఎలాంటి కమిషన్ చేయకుండా ఎస్టీ జాబితాలో చేర్చిన పద్ధతి భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 342 నిబంధనలను ఉల్లంఘించడమే అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు గొగ్గల వినోద్ ఏ డూల రమేష్ కొమరం పూనెం సురేష్ కొమరం రవి కొమరం వెంకటేశ్వర్లు పాయం సంతోష్ పాయం నవీన్ గొగ్గల కృష్ణ పాయం సత్యనారాయణ గొగ్గల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.